నంది రిజర్వాయర్ నింపుతాం

- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

నంది రిజర్వాయర్ నీటి మట్టం పరిస్థితిని పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

ధర్మారం, జనవరి 15: ఎల్లంపల్లి ప్రాజెక్టు నీటితో ధర్మారం మండలం మేడారం గ్రామంలోని నంది రిజర్వాయర్‌ను నింపుతామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రైతులకు హామీ ఇచ్చారు. రిజర్వాయర్‌లో నీటి మట్టం తగ్గడంతో ఆయకట్టు కు యాసంగి సీజన్‌లో సాగునీరు అందని పరిస్థితి ఏర్పడిందని రైతుల వినతి మేరకు బుధవారం నందిరిజర్వాయర్‌ను ఎల్లంపల్లి ప్రాజెక్టు అధికారులతో కలిసి సందర్శించారు. రిజర్వాయర్ నీటిమట్టం స్థితిని పరిశీలించారు. ప్రత్యామ్నాయంగా ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీటిని ఇక్కడికి తరలించాలని ఎస్సారెస్పీ సీఈ సుధాకర్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. ఈ రిజర్వాయర్‌లో గణనీయంగా నీటిమట్టం పడిపోయిన నేపథ్యంలో వేమనూరులోని పంప్‌హౌస్‌లో మోటర్ ఆన్‌చేసి ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నంది రిజర్వాయర్‌కు పంపింగ్ చేస్తామని హామీఇచ్చినట్లు రైతులకు వెల్లడించారు. రైతులు ఆందోళన చెందవద్దని.. యాసంగి పంటలకు సాగునీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. త్వరలో ధర్మపురి నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో నంది రిజర్వాయర్‌లో నీటిమట్టం స్థిరంగా నిల్వ ఉండే విధంగా శాశ్వతంగా పరిష్కార చర్యల గురించి ఆయనకు వివరిస్తానని తెలిపారు. రిజర్వాయర్ నుంచి చేపలు బయటకు వెళ్లకుండా జాలీలు ఏర్పాటు చేయడానికి మత్స్యశాఖ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో రూ.2లక్షల రైతు ణమాఫీ పూర్తి కాలేదని కొందరు రైతులు విన్నవించగా, ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి మాఫీ జరిగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎల్లంపల్లి ప్రాజెక్టు ఈఈ స్వామి, డీఈ బుచ్చిబాబు, ఏఈ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

- కలెక్టర్ కోయ శ్రీహర్ష
- నియోజకవర్గాల వారీగా సమన్వయ సమావేశాలు

పెద్దపల్లి: సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి/మంథని/జ్యోతినగర్, జనవరి 15: గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డుల జారీలో పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అమర్‌చంద్ కళ్యాణ మండపంలో పెద్దపల్లి నియోజకవర్గ స్థాయి, మంథనిలోని స్థానిక శ్రీ లక్ష్మీ భారతి ఫంక్షన్‌హాల్‌లో మంథని నియోజకవర్గ స్థాయి. ఎన్టీపీసీ ఈడీసీ హాల్‌లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్‌కార్డుల జారీ, తదితర అంశాలపై రామగుండం నియోజకవర్గ స్థాయి సమన్వయ సమావేశాలను అదనపు కలెక్టర్ దాసరి వేణతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి అమలు చేయబోతున్న నాలుగు నూతన పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి, గ్రామసభల ద్వారా ఆ జాబితాను ఆమోదింప చేసుకోవాలన్నారు. గ్రామసభల ద్వారా ఆమోదింప చేసుకున్న జాబితా ఈ నెల 25 లోగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. రైతుభరోసా పథకానికి సంబంధించి ప్రతి మండలంలోని తహసీల్దార్, మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో వ్యవసాయ విస్తర్ణాధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సర్వేయర్లు, మైనింగ్, సంబంధిత అధికారులు సంయుక్తంగా పనిచేసి పట్టాదారు పాస్ పుస్తకాల డేటా, గూగల్ మ్యాప్, రెవెన్యూ మ్యాప్ వారీగా పరిశీలిస్తూ భూ భారతి(ధరణి) నుంచి వ్యవసాయ యోగ్యం కానీ భూములను గుర్తించి రైతు భరోసా జాబితా నుంచి సదరు లబ్ధిదారులను తొలగించాలన్నారు. వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి ₹12వేలు రెండు విడుతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించిందన్నారు. గ్రామ సభలో ఎంపిక చేసిన జాబితాపై అభ్యంతరాలుంటే ఎంపీడీవో పది రోజుల లోగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆహార భద్రత కార్డులు లేని కుటుంబాలకు నూతన కార్డులు జారీ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నిర్వహించిన సర్వేలో భూములు ఉన్న అత్యంత పేదలకు మొదటి జాబితాలో ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ నెల 23లోగా గ్రామ సభల నిర్వాహణ పూర్తి చేయాలని, తుది జాబితా ఆన్‌లైన్‌లో ఈ నెల 25లోగా నమోదు చేయాలన్నారు. 26 నుంచి నాలుగు పథకాల అమలును ప్రారంభించాలన్నారు. కార్యక్రమాల్లో జడ్పీ సీఈవో నరేందర్, డీపీవో వీర బుచ్చయ్య, డీఏవో దోమ ఆదిరెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం కాళిందిని, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్‌రెడ్డి, డీసీవో శ్రీమాల, డీఆర్‌డీవో ఎం కాళిందిని, పెద్దపల్లి, మంథని ఆర్డీవోలు గంగయ్య, సురేశ్, పెద్దపల్లి, రామగుండం తహసీల్దార్లు రాజ్‌కుమార్, కుమారస్వామి, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

అర్హులందరికీ తెల్లరేషన్ కార్డులు

- పెద్దపల్లి ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు
- పలు అభివృద్ధి పనులకు భూమిపూజ

సుల్తానాబాద్‌రూరల్, జనవరి 15: రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ త్వరలోనే కొత్త తెల్ల రేషన్ కార్డులు జారీ చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పేర్కొన్నారు. గొల్లపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు ₹10లక్షలతో బుధవారం ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేసి, మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దశలవారీగా సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు. ప్రజా సంక్షేమమే ప్రజా పాలన లక్ష్యమన్నారు. గ్రామంలో మరిన్ని సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామ సభల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. ఇక్కడ మాజీ సర్పంచులు బండారి రమేశ్, నామని రాజిరెడ్డి, ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, పంచాయతీరాజ్ ఏఈ, నాయకులు, తదితరులు ఉన్నారు.

విలీన సభను జయప్రదం చేయండి

జ్యోతినగర్, జనవరి 15: విప్లవ కార్మిక సంఘాల ఐక్యతతో పోరాటాలు నిర్వహించేందుకు ఈ నెల 18న కొత్తగూడెం క్లబ్‌లో జరిగే ఐఎఫ్‌టీయూ విలీనసభను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు చిలుక శంకర్ పిలుపునిచ్చారు. బుధవారం ఎన్టీపీసీలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో విలీన సభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఇక్కడ నాయకులు బీ బుచ్చన్న, ఆర్ రాయమల్లు, పీ స్వామి, నాగభూషణం, గుండు రాజన్న, వెంకటస్వామి, సుధాకర్, సతీశ్, రవి, తదితరులు ఉన్నారు.

బాలుడికి సాయం

బాలుడి తండ్రికి సాయం అందిస్తున్న ఉదయ్ యాదవ్

ధర్మారం, జనవరి15: మండల కేంద్రంలోని దాసరి కాలనీకి చెందిన కోనేటి విష్ణు ప్రమాదవశాత్తు నాలుగు రోజుల క్రితం పతంగి ఎగరేస్తూ భవనంపై నుంచి పడడంతో తలకు తీవ్ర గాయమైంది. కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని ఓ దవాఖానలో చికిత్స చేయించి.. ఇంటికి తీసుకువచ్చారు. ఈ క్రమంలో విష్ణును ప్రవీణ్ యాదవ్ ఫౌండర్ దాగేటి ఉదయ్‌యాదవ్ పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఇక్కడ ఈరవేని శ్రీనివాస్, దాగేటి అనిల్, మహేశ్, రాజు, ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

గోపాల్‌రావుపేట యాదవ కమిటీ ఎన్నిక

ధర్మారం, జనవరి15: గోపాల్‌రావుపేటలో బుధవారం యాదవ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా సందినేని కొమురయ్య, గౌరవాధ్యక్షుడిగా దాడి రాజేశం, ఉపాధ్యక్షుడిగా సందినేని రవి, ప్రధాన కార్యదర్శిగా పోనవేని స్వామి, కోశాధికారిగా సందినేని లక్ష్మణ్, కార్యదర్శిగా మెండే చందు, యూత్ ప్రెసిడెంట్‌గా దారవేణి అజయ్ ఎన్నికయ్యారు.

మొదటి జీతం స్వామివారికే..

కాల్వశ్రీరాంపూర్, జనవరి15: తమ కుమారుడికి ఉద్యోగం వస్తే.. మొదటి నెల జీతం గంగారం గరుఢాంజేయస్వామి ఆలయానికి కానుకగా ఇస్తానని గ్రామానికి చెందిన ఈర్ల భాగ్య-సమ్మయ్య మొక్కుకున్నారు. ఈ క్రమంలో వారి కొడుకు రాజ్‌కుమార్‌కు కరీంనగర్‌లో మిషన్ భగీరథ ఏఈఈగా ఉద్యోగం వచ్చింది. ఈ క్రమంలో బుధవారం రాజ్‌కుమార్ తన తల్లిదండ్రులతో కలిసి ఆలయానికి వచ్చి తన మొదటి నెల వేతనం ₹50,670 ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఇక్కడ అర్చకులు వాసాలమర్రి సత్యనారాయణ శర్మ, నిట్టూరి సతీశ్‌శర్మ, ఆలయ కమిటీ అధ్యక్షుడు ఈర్ల ఓదెలు, సభ్యులు రమేశ్‌గౌడ్, సంపత్, రవి, మల్లేశ్, శంకర్ ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

అంతర్గాం, జనవరి 15: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని రామగుండం సీఐ టీ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. పెద్దంపేట గ్రామంలో కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేశ్ ఆధ్వర్యంలో జరిగిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ విజేత, రన్నరప్ జట్లకు బుధవారం సీఐ బహుమతులు అందజేశారు. ఇక్కడ అంతర్గాం ఎస్ఐ వెంకటస్వామి, తదితరులు ఉన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న మాజీ సర్పంచ్

సుల్తానాబాద్‌రూరల్, జనవరి 15: ఐతరాజ్‌పల్లిలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేత జట్లకు (మడ్డి సాయికిశోర్, గుడాల సాయికిరణ్) మంగళవారం మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు, గర్రెపల్లి మాజీ సర్పంచ్ పడాల అజయ్‌గౌడ్ ప్రైజ్ మనీ, బహుమతులు అందజేశారు. టోర్నమెంట్ నిర్వహణకు రూ.5వేలు అందించిన అజయ్‌గౌడ్‌కు క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

కాల్వశ్రీరాంపూర్, జనవరి 15: పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పలువురు నాయకులు ఆకాంక్షించారు. సంక్రాంతి సందర్భంగా మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మ తల్లి బోనాల పండుగను మంగళవారం వైభవంగా జరుపుకొన్నారు. కులస్తులు ఇంటికో బోనంతో డప్పుచప్పుళ్ల మధ్య, శివసత్తుల పూనకాలతో తల్లి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. నైవేద్యం సమర్పించి.. మొక్కులు చెల్లించుకున్నారు. ఇక్కడ జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కొలిపాక నర్సయ్య, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, మాజీ జడ్పీటీసీలు లంక సదయ్య, వంగళ తిరుపతిరెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రానవేన శ్రీనివాస్, నాయకులు గాజనవేన సదయ్య, చొప్పరి సదానందం, చిలువేరు శ్రీనివాస్, రానవేన క్రాంతి, చెప్పాల శ్రీనివాస్, రానవేన రమేశ్, అక్కల రవి, బంగారి శ్రీనివాస్, బండారి ఓదెలు, మాజీ ఎంపీటీసీ బంగారి లావణ్య రమేశ్ ఉన్నారు.

బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి వస్తున్న మహిళలు

ఎల్ఆర్ఎస్ గడువును వినియోగించుకోండి

కోల్‌సిటీ, జనవరి 15: లే ఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్(ఎల్ఆర్ఎస్) దరఖాస్తుల పరిష్కారానికి మార్చి 31వ తేదీ ఆఖరి గడువుగా నిర్ణయించిన క్రమంలో దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఏసీ) జే అరుణశ్రీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గడువు తేదీ ముగిసే లోపు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించి అవసరమైన డాక్యుమెంట్లను సమర్పిస్తే స్థలం రిజిస్ట్రేషన్ చేసుకున్న నాటి విలువపై 14 శాతం మొత్తాన్ని రుసుంగా చెల్లిస్తే సరిపోతుందన్నారు. అదే గడువు తేదీ దాటిన పక్షంలో అప్పటి తాజా మార్కెట్ విలువ ప్రకారం ఎక్కువ రుసుం చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకున్న వారు వెంటనే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

LOST

★తేది: 02-03-2022, బుధవారం రోజున గోదావరిఖని, చంద్రశేఖర్ నగర్‌లోని మా ఇంటి వద్ద నుండి బస్టాండ్‌కి వెళ్తుండగా బస్టాండ్ ఏరియాలో నా యొక్క ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ (నెం: 514/1981) పోయినది. దొరికిన వారు సంప్ర: ఇనుముల రమాదేవి, W/o. సంజీవ్ కుమార్, సెల్: 98494 02464.
NTK-335663

CHANGE OF NAME

★I NADIMETLA GANESH AGAIAH S/O AGAIAH VENKATNARSU NADIMETLA R/o Sapthagiri Colony Karimnagar. Have Changed my name as NADIMETLA GANESH S/O NADIMETLA AGAIAH. For all purposes.
NTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

మిన్నంటిన సంక్రాంతి సంబురాలు

- హరిదాసు కీర్తనలు..
- పతంగుల ఆటలు, గంగిరెద్దుల విన్యాసాలు
- మూడు రోజులు పల్లెల్లో సందడి

పెద్దపల్లి కమాన్: ముగ్గులు వేస్తున్న మహిళ

ఓదెల: ఎడ్ల బండిని లాగుతున్న ప్రముఖ సినీ దర్శకుడు సంపత్, అతడి కొడుకు

పెద్దపల్లి కమాన్/రామగిరి/మంథని/మంథని రూరల్, జనవరి 15: జిల్లాలో సంక్రాంతి సంబురాలు మిన్నంటాయి. మూడు రోజుల వేడుకల్లో భాగంగా సోమవారం భోగి, మంగళవారం సంక్రాంతి, బుధవారం కనుమ పండుగను ఘనంగా జరుపుకొన్నారు. ప్రతి ఇంటి వాకిళ్లలో మహిళలు, యువతులు రంగురంగుల ముగ్గులు వేసి, గొబ్బెమ్మలు పెట్టి.. నవధాన్యాలు పోయగా, హరిదాసుల కీర్తనలు, పందెం కోళ్ల కొట్లాటలు.. గంగిరెద్దుల విన్యాసాలు.. ఇలా వేడుకలతో పల్లెల్లో సందడి వాతావరణం నెలకొన్నది. పండుగ వేళ ప్రజలు పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులు, యువతీ యువకులు పతంగులు ఎగురవేశారు. పండుగ శోభ ఉట్టిపడేలా చిన్నారులు, పెద్దలు సంప్రదాయ దుస్తులు ధరించి ఆకట్టుకున్నారు. ఇండ్లల్లో ఘుమ ఘుమలాడే పిండి వంటలు, వివిధ రకాల వెజ్, నాన్‌వెజ్ వంటకాలు తయారు చేసుకుని కుటుంబసభ్యులు, బంధుమిత్రులంతా ఒకచోట కలిసి విందు భోజనాలు చేశారు. కనుమ పండుగ సందర్భంగా.. తమ పంటలు సమృద్ధిగా పండేందుకు ఏడాదంతా తమతో కష్టపడి పని చేసిన పశువులకు రైతులు సమీప చెరువుల్లో స్నానం చేయించి, ఎడ్లబండ్లను కడిగి బొట్లు పెట్టి, పూలతో అలంకరించి పూజించారు. మంథని పట్టణంలోని బోయినిపేట, మండలంలోని గుంజపడుగులో శ్రీ లక్ష్మీదేవర బోనాల ఉత్సవ వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. లక్ష్మీదేవర బోనాల సందర్భంగా ముదిరాజ్ కులస్తులు, భక్తులు పట్టణంలోని బోయినిపేట, గుంజపడుగు లోని శ్రీ లక్ష్మీదేవర ఆలయాలల్లో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

బహుమతులు అందజేత

జూలపల్లి, జనవరి 15: పెద్దాపూర్‌లో షావుకారి అశోక్ జ్ఞాపకార్థం క్రికెట్ పోటీలు నిర్వహించగా, విజేత బత్తిని వివేక్, రన్నరప్ యువతరం యూత్ జట్లకు మాజీ ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి నగదు బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. ఇక్కడ నిర్వాహకుడు షావుకారి నవీన్‌కుమార్, నాయకులు తొగరు శ్రీనివాస్, కూసుకుంట్ల రామకృష్ణారెడ్డి, గుండు చంద్రమౌళి, బత్తిని నవీన్, మల్లారపు రాజు, సాగర్, కృష్ణ, తదితరులు ఉన్నారు. అలాగే చీమలపేటలో 'యంగ్‌స్టార్' సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయగా, విజేతలకు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ బహుమతులు అందజేశారు. ఇక్కడ నాయకులు తొంటి బుచ్చయ్య, తొంటి రాజేశం, ముత్యాల స్వామి, ఉత్తర్ల రాయమల్లు, తొంటి మధుకర్, పెద్దపల్లి సంపత్, యాదగిరి కనకయ్య, ముత్యాల రవి, ఉత్తర్ల రాజేశం, లంక తిరుపతి, రానవేని సంపత్, లంక గోవర్ధన్, కుమారస్వామి, చందు ఉన్నారు.

స్వగ్రామంలో సినీ దర్శకుడి సందడి..

ఓదెల, జనవరి 15: ఓదెల గ్రామానికి చెందిన ప్రముఖ సినీ దర్శకుడు సంపత్ నంది తన స్వగ్రామంలో సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్నారు. కుటుంబ సమేతంగా స్వగ్రామానికి వచ్చిన ఆయన సంక్రాంతి వేడుకలను గ్రామంలో జరుపుకొన్నారు. తన పిల్లలకు సంక్రాంతి పండుగ సంప్రదాయాలు, వ్యవసాయం రంగం ప్రాముఖ్యత, అన్నదాతల కష్టాల గురించి వివరించారు.

జూలపల్లి: చీమలపేటలో బహుమతులు అందజేస్తున్న రఘువీర్‌సింగ్

విజేతలకు బహుమతులు అందజేస్తున్న మాజీ ఎంపీపీ రమాదేవి

ట్రాక్టర్ బోల్తా పడి ఒకరి మృతి

సుల్తానాబాద్‌రూరల్, జనవరి 15: సుద్దాల పరిధిలోని ఓ ఇటుక బట్టీలో ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒడిశా రాష్ట్రం బాలంగీర్ మండలం లాపెర్ గ్రామానికి చెందిన పరక్షిత మహకూర్(35) వలస కార్మికుడు. ఇటీవల సుద్దాల పరిధిలోని ఓ ఇట్టుక బట్టీలో పని చేస్తున్నాడు. మంగళవారం కేజ్‌వీల్ ఉన్న ట్రాక్టర్‌తో ఇట్టుక బట్టీలోని నల్ల మట్టిని తొక్కించాడు. మట్టిలో నుంచి ట్రాక్టర్‌ను పైకి ఎక్కించే క్రమంలో ప్రమాదవశాత్తు అదుపు తప్పి బోల్తా పడింది. వెంటనే స్థానికులు కరీంగనర్‌లోని దవాఖానకు తరలించగా, అప్పటికే మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు.

ఉర్సు ఉత్సవాలు ప్రారంభం

రామగిరి జనవరి 15: బేగంపేటలోని ఫీర్‌పహాడ్‌లో ఉర్స్ ఉత్సవాలు బుధవారం నుంచి ప్రారంభం కాగా, వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరిలివస్తున్నారు. ఈ రాత్రి సందల్ (గంధం) ఊరేగింపు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల నిర్వహకుడు మిర్జా ముజాయిద్‌బేగ్ ఇంటి నుంచి ముస్లిం కుటుంబ సభ్యులు సందల్‌ను ఊరేగింపుగా ఫీర్ పహాడ్‌లో గల మసీదుకు చేరుకొని ప్రార్థనలు నిర్వహిస్తామని తెలిపారు. గురువారం దర్గా వద్ద జరిగే జాతరతో ఈ ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు.

మద్యం తాగి వాహనాలు నడపవద్దు

వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

పెద్దపల్లి టౌన్, జనవరి15: వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడుపవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ బర్ల అనిల్‌కుమార్ సూచించారు. బుధవారం పెద్దపల్లి పట్టణంలోని పెద్ద మసీద్ వద్ద డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారి కౌన్సెలింగ్ చేయడంతోపాటు బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షలు చేశారు. అధికంగా మద్యం తాగిన వాహనదారులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, పండుగ సందర్భంగా ఇంటి వద్దనే సంబురాలు చేసుకోవాలని, రోడ్ల మీద త్రిబుల్ రైడ్, సిగ్నల్ జంప్, ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించకూడదని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులకు జరిమానా తప్పవని హెచ్చరించారు.

ఘనంగా ఐఎండీ దినోత్సవం

వాతావరణ మార్పులపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

జ్యోతినగర్ (రామగుండం), జనవరి 15: భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రామగుండంలోని వాతావరణ కేంద్రంలో ఘనంగా ఐఎండీ దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాలల పిల్లల మధ్య ఉద్యోగులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీ భారత వాతావరణ కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ ₹150 ఐఎండీ కాయిన్, ₹5 ఐఎండీ స్టాంప్, 2047 భవిష్యత్ వాతావరణ అప్‌డేట్ టెక్నాలజీ బ్రోచర్‌ను విడుదల చేయగా స్థానికంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక్ష ప్రసారాన్ని తిలకించారు. అనంతరం రామగుండం వాతావరణ శాఖ ముఖ్య అధికారి వీవీ ప్రదీప్‌కుమార్ విద్యార్థులకు ఆర్ఎస్ఆర్‌డబ్ల్యూ బెలూన్‌పై అవగాహన కల్పించారు. తీవ్రమైన వాతావరణ హెచ్చరికలతో పాటు గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రత్తలు, గాలిలో తేమశాతం, గాలుల వేగంపై వివరించారు. ఇక్కడ వాతావరణ శాఖ ఉద్యోగులు రంజిత్, రాజ్‌కుమార్, సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థులు, తదితలు ఉన్నారు.



పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ ఆవరణలో అభివాదం చేస్తున్న నాయకులు

విజయవంతం చేయండి

పెద్దపల్లి టౌన్, జనవరి15: తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కోరుతూ వచ్చే నెల ఫిబ్రవరి 7న నిర్వహించతలపెట్టిన చలో హైదరాబాద్ (వేల గొంతులు-లక్ష్య డప్పులు) మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్ పిలుపునిచ్చారు. బుధవారం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఎమ్మార్పీఎస్ జిల్లా సమావేశం నిర్వహించి మహా ప్రదర్శన విజయవంతానికి జన సమీకరణ, కార్యకర్తల తరలింపు ఏర్పాట్లు, తదితర అంశాలపై మాట్లాడారు. ఇక్కడ ఎమ్మార్పీఎస్ నాయకులు మంథని చందు, బొంకూరి రమేశ్, కాంపల్లి మల్లేశ్, చాట్ల ఆశాద్రి, తాండ్ర శ్రీనివాస్, నేర్విట్ల రామస్వామి, కల్వల మల్లేశ్, అరికిల్ల మల్లేశ్, అంబాల నరేశ్, నక్క మహేశ్‌లు పాల్గొన్నారు.

ధర్మారం: జవాన్లను సన్మానిస్తున్న వాసవి క్లబ్ సభ్యులు

రామగి: మాజీ సైనికులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

ఆర్మీ జవాన్లకు సన్మానం

ధర్మారం, జనవరి 15: భారత ఆర్మీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ధర్మారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్మీ జవాన్లు చంద మహేశ్, పడిదం అనిల్‌ను శాలువాతో సత్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఇక్కడ వాసవి క్లబ్ అధ్యక్షుడు మల్యాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, కోశాధికారి గుంత సతీశ్, ఏఎంసీ డైరెక్టర్ ఎలగందుల అశోక్, క్లబ్ జిల్లా జాయింట్ సెక్రటరీ కొల్లూరు కిశోర్, సభ్యులు మల్యాల శివ, ఈగం ప్రసాద్, స్థానిక ఆర్ఎంపీ డాక్టర్ కడారి కుమార్, ఆర్మీ జవాన్ తండ్రి అనవేని ఆశోక్, తదితరులు ఉన్నారు.

రామగిరి, జనవరి 15: ఆర్మీ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో మాజీ సైనికులను సన్మానించారు. ఆర్మీలో పని చేసి పదవీ విరమణ పొందిన తర్వాత సింగరేణి సంస్థలో చేరి ఓసీపీ-2 సేవలంది